# REPORT ON "Breast Cancer"

**Event Type** : **Health awareness programme**

**Date / Duration** : 14/10/2019

**Resource persons** : **Dr. P.Kalyan Chakradhar, MBBS, MS, DNB**
American Oncology Institute (AOI), GUNTUR

**Name of Coordinators** : Mrs. K.Rani Rudrama, Assco Prof., ECE Department
**Mrs G.**Tabita, Asst.Professor, EEE Department

**Target Audience** : All LBRCE Girl Students ,women Staff and NMR Staff.

**Total no of Participants** : 750 (All LBRCE Girl Students, Women Staff and NMR Staff)

**Objective of the event** : Awareness on "Breast Cancer"

**Outcome of event** : Majority of the Girl students of the Institute got awareness on "Breast Cancer"

**Description / Report on Event** : Breast Cancer is the second leading cause of death. The Resource person made awareness on risk factors for breast cancer such as gender, race, age, child birth etc. He also explained Screening for Breast Cancer, Self Awareness (Monthly Self Exams), Clinical Breast Examination (CBE), Mammograms. Awareness is also created among NMR Staff. The girls were also motivated towards this awareness through real life illustrations. It was also told that if such cancer is detected early, there is every chance of easy remedy

**Feedback / Suggestions** : Most of the students said that it is useful and asked for conduction of more programs in future

**Photographs:**



Welcome speech by Presiding Officer



Speech by Resource Person

**Paper clippings:**

ఆంధ్రజ్యోతి - 17/10/19

## వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించాలి



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ కల్యాణ్ చక్రధర్

మైలవరం, అక్టోబరు 16 : ఏ వ్యాధులనైన తుది దశలోనే గుర్తించడం వల్ల రోగులకు ఆరోగ్యపరంగా మేలు కలుగుతుందని డాక్టర్ పి.కల్యాణ్ చక్రధర్ పేర్కొన్నారు. లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ కంప్లెట్స్ కమిటీ ఆధ్వర్యంలో సహేలి ద గర్ల్స్ క్లబ్ వారు బ్రెస్ట్ క్యాన్సర్‌పై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ పి.కల్యాణ్ చక్రధర్ రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ వ్యాధి గురించి ఇప్పటికీ చాలా మందికి అవగాహన లేదని, ముదిరిన దశలో గుర్తించడం వలన పరిస్థితి చేజారుతుందని, ఏ వ్యాధినైన ప్రాథమిక దశలో గుర్తించడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు వివరించారు. బ్రెస్ట్ క్యాన్సర్ వలన కలిగే వివిధ రకాల అనారోగ్య సమస్యలను ఎలా పసిగట్టాలో తెలియజేశారు. ఐసీసీ ప్రిసైడింగ్ అధికారిణి బి.సామ్రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్, ఐసీసీ వి.పార్వతి, మహిళ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కె.రాణిరుద్రమ, జి.తబిత కో - ఆర్డినేటర్‌గా వ్యవహించారు.

ఆంధ్రప్రభ - 17/10/19

## క్యాన్సర్‌ను ప్రాథమిక దశలోనే గుర్తించి నివారించాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డా॥ చక్రధర్

మైలవరం, అక్టోబర్ 16 (ప్రభ న్యూస్) : క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించినట్లయితే నివారణ సాధ్యమేనని మంగళగిరిలోని అమెరికన్ ఆన్‌కోలాజి ఇనిస్టిట్యూట్ లో సర్జికల్ ఆన్‌కోలాజిస్ట్ డా. కళ్యాణ్ చక్రధర్ అన్నారు. బుధవారం స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో కంప్లేట్స్ కమిటీ (ఐసిసి )ఆధ్వర్యంలో సహేలి ద గర్ల్స్ సౌజన్యంతో బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై డా. చక్రధర్ మాట్లాడుతూ సమాజంలో క్యాన్సర్ వ్యాధిపై ఇప్పటికే చాలా మందికి అవగాహన లేదని అన్నారు. వ్యాధి ముదరక ముందే ప్రాథమిక దశలో గుర్తించి సరైన వైద్య సేవలు పొందినట్లయితే క్యాన్సర్‌ను పూర్తిగా రూపుమాపవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో ఐసిసి ప్రిసైడింగ్ అధికారి డా. బి సామ్రాజ్యలక్ష్మి, మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

CENTRAL LIBRARY OF ENGG. * LAKIREDDY

## అవగాహనతోనే క్యాన్సర్ నివారణ

మైలవరం, న్యూస్‌టుడే: క్యాన్సర్ వ్యాధిపై అవగాహన లేకపోవటంతో తుది దశ వరకు గుర్తించటం లేదని, అవగాహన ఉంటే ప్రాథమిక దశలోనే దానిని నివారించవచ్చని మంగళగిరిలోని అమెరికన్ అంకాలజీ ఇన్స్టిట్యూట్‌లో అంకాలజిస్టు డాక్టర్ కళ్యాణ్ చక్రధర్ పేర్కొన్నారు. స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఐసీసీ ఆధ్వర్యంలో సహేలి క్లబ్ సహకారంతో బ్రెస్ట్ క్యాన్సర్‌పై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో క్యాన్సర్‌పై ఇప్పటికీ చాలామందికి తెలియదని, ముదిరిన దశలో గుర్తిస్తుండటంతో పరిస్థితి చేజారుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. బ్రెస్ట్ క్యాన్సర్, ఊపిరితిత్తుల క్యాన్సర్, కిడ్నీ కాన్సర్ ప్రాథమిక లక్షణాలను విద్యార్థినులు, అధ్యాపకులకు వివరించారు. వాపు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, వేగంగా బరువు తగ్గటం వాటిని గుర్తించాలని చెప్పారు. ఐసీసీ ప్రిసైడింగ్ అధికారి బి.సామ్రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళలు బ్రెస్ట్ క్యాన్సర్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలని, మెలకువలు తెలిపారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు కె.రాణిరుద్రమ, జి.తబిత తదితరులు పాల్గొన్నారు.



ఈనాడు 17/10/19

ఆంధ్రభూమి - 17/10/19

## క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరం

మైలవరం, అక్టోబర్ 16: క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ అఫ్ మంగళగిరి వైద్యుడు డాక్టర్ పి కల్యాణ్ చక్రవర్తి పేర్కొన్నారు. స్థానిక ఎల్బీఆర్సీఇలో బ్రెస్ట్ క్యాన్సర్‌పై ఇంటర్నల్ కంప్లైట్స్ కమిటీ, సహేలీ గర్ల్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసదస్సులో చక్రవర్తి రిసోర్స్ పర్సన్‌గా వ్యవహరించి మాట్లాడారు. వ్యాధి ముదిరిన తర్వాత చికిత్సలు పొందటం కన్నా ప్రాథమిక దశలోనే దానిని గుర్తించి చికత్సలు తీసుకుంటే ప్రమాదం ఉండబోదన్నారు. కేన్సర్‌కు సంబంధించిన లక్షణాలను ఆయన వివరించారు. ఈకార్యక్రమంలో ఐసిసి ప్రిసైడింగ్ ఆఫీసర్ బి సామ్రాజ్యలక్ష్మి ఈసి సభ్యులు వి పార్వతి, మహిళా అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినిలు, కోఆర్డినేటర్స్ రాణి రుద్రమ, తబిత తదితరులు పాల్గొన్నారు.